REGD. NO. A. 40 విడి ప్రతి 0-3-0 శుక్రవారం 25-9-59

# జమీన్ రైతు

సంపుటి 31 : సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు : సంపాదకుడు :: నెల్లూరు శ్రీరామమూర్తి : సంచిక 39

# నెల్లూరుపట్టణానికి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారి సేవ కోటిపదిలక్షలస్కీములుజరగాలంటే వారివర్గమేఎన్నికకావాలె

## అందంలో, సౌకర్యాలలో ఆంధ్రలో నెల్లూరుకు విశిష్ట స్థానం

### కళ్లుండి కానలేనివారుతప్ప నెల్లూరు మునిసిపాలిటీలో జరిగిన అభివృద్ధిని కాదనలేరు!

"శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డిగారు ఇరవై ఏండ్లుగా ఛెర్మెన్‌గా నెల్లూరు పట్టణాభివృద్ధికై చేస్తున్న కృషి అపారమైనది. మున్ముందు కోటి పదిలక్షల రూపాయల అంచనాగల విస్తృత మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పథకాలు జయప్రదంగా అమలు జరుగవలెనంటే నేటి మున్సిపల్ ఎన్నికలలో శ్రీ సుబ్బారెడ్డి గారి పక్షమునే ఎన్నుకోవలసి వున్నది.

"రెండులక్షల ఎకరాలకు నీరు పుష్కలంగా అందించ గల కోటిచిల్లర రూపాయలు నిర్మాణ వ్యయంకాగల కావలి - కనుపూరు కాల్వల స్కీమును, నెల్లూరుజిల్లా రైతాంగము, యావన్మంది శాసనసభ్యులు సాధించుకోలేకపోగా - కోటి పదిలక్షల మంచినీటి - డ్రెయినేజి స్కీములను శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి గారు సాధించడం నెల్లూరు పట్టణ ప్రజల అదృష్టం." అని మునిసిపల్ ఎన్నికల ప్రచార సందర్భంలో అనేక సభలలో పార్లమెంటు సభ్యులు శ్రీ రేబాల లక్ష్మీ నరసారెడ్డి ప్రభృతులు వుద్ఘాటించారు.

—వివరాలు 6 వ పేజీలో



వాయిదా వేశారు. పట్టణ, తాలూకా కమిటీల వారు చేర్పించిన సభ్యత్వాన్ని జిల్లా కమిటీ వారు నిరాకరించడం, దానితో ఎన్నికలు జరగడానికి వీల్లేదని పైకి ఫిర్యాదులు చెయ్యడం జరిపోయింది.

జిల్లా కాంగ్రెసు సంఘాలకు జరిగే ఎన్నికలలో ఈ వివాదాలు ఇంకా ప్రస్ఫుటంగా బయల్పడేట్టు తెలుస్తున్నది. ఇంతవరకు వరంగలు, ఖమ్మం, ఆదిలాబాదు జిల్లా సంఘాలు నర్సింగరావుగారి పెత్తనం క్రింద నడుస్తున్నాయి. ఈసారి ఈ సంఘ కార్యనిర్వాహకులను మార్చివేయాలని వల్లూరు బసవరాజు గారు రామచంద్రారెడ్డిగారు కట్టుబడుతున్నారు. ముఖ్యమంత్రికూడా మార్పు అవసరమేనని భావిస్తున్నట్టు, అందుకు అనుగుణ్యమైన సలహాను జె. వి. గారికి ఇచ్చినట్టు తెలుస్తున్నది.

మంత్రి బసవరాజు గారిపై ఎన్నికల దుర్వినియోగం ఆరోపణలు రావడంతో ఢిల్లీ పరిష్కార శాఖామంత్రి పదవికి రాజీనామా చెయ్య వలసి వచ్చిందనీ, అలాగే రాజాగారు ప్రాతినిధ్యం వహించినట్టి ఆసిఫ్‌నగర్ నియోజకవర్గ

—కొరవ 7-వ పేజీలో

## హైదరాబాద్ లేఖ

* * * మా విలేకరి * * *

### ముఖ్యమంత్రివర్గానికి చెందిన తెలంగాణా నాయకులలో విభేదాలు

ఆంధ్రప్రదేశ కాంగ్రెసు నాయకులు ప్రస్తుతం తమ సంస్థకు సంబంధించిన ఎన్నికల సంరంభంలో ఉన్నారు. డెమొక్రటిక్ పార్టీ వారు కాంగ్రెసునుంచి నిష్క్రమించారు కాబట్టి రాష్ట్ర కాంగ్రెసులో, ముఖ్యంగా అందరూ సంజీవరెడ్డిగారి నాయకత్వాన్ని ఆమోదిస్తున్నారు, పాటిస్తున్నారు కాబట్టి, ఇక పేచీలేమీ ఉండవని భావించినవారికి గాంధీభవనం వర్గాలనుంచి వస్తున్న వార్తలు తీవ్రమైన ఆశ్చర్యాన్ని కలిగించకమానవు.

ముఖ్యమంత్రికి సన్నిహిత అనుయాయులుగానూ; ఒకరు మంత్రిగాను, మరొకరు ప్రదేశ కాంగ్రెసుసంఘానికి కార్యదర్శిగాను ఉన్న జె. వి. నర్సింగరావు, నూకల రామచంద్రారెడ్డిగార్ల వర్గాలకు మధ్య వరంగల్, ఖమ్మం, ఆదిలాబాదు జిల్లాలలో, ఎన్నికల సందర్భంలోను, పదవుల పంపకంలోను తీవ్రమైన వివాదాలు, తగాదాలు ఏర్పడ్డాయి. వరంగలు జిల్లాలో ఈ తగాదాలు మరీ విస్తృత రూపం దాల్చినందున ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షత పిడతల రంగారెడ్డిగారు జోక్యం కలిగించుకొని, కొన్ని మండలకమిటీ ఎన్నికలను

## నెల్లూరు 5-వ వార్డు ఓటరులకు మనవి

* * * * * *

28–9–59 తేది జరుగనున్న మున్సిపల్ ఎన్నికలలో "పంట్టిచెట్టు" గుర్తు గల పెట్టెలో నాకుగాను మీ ఓట్లను వేసి మీకు నేను సేవ చేయుటకు అవకాశమివ్వవలసిందిగా కోరుచున్నాను.



దొంతంశెట్టి కన్నయ్య

# వార్తలు - వ్యాఖ్యలు

## ● సమితిలో చైనాసభ్యత్వానికి ఇండియాకృషి

ఐక్యరాజ్యసమితిలో చైనాకు సభ్యత్వం కల్పించాలని కోరి, చైనాపట్ల యిండియా తనమిత్రదృష్టిని ప్రదర్శించింది. ఇండియాప్రజలస్నేహమో లేక శత్రుత్వమో, ఏదికావాలో ఇక నిర్ణయించుకోవలసింది చైనాయే

## ● కేరళలో కమ్యూనిస్టేతర పక్షాల ఐక్యసంఘటన

కేరళలో కాంగ్రెసు, ప్రజాసోషలిస్టు, ముస్లింలీగు పక్షాలమధ్య ఎన్నికల పొత్తు కుదిరింది. అసెంబ్లీ స్థానాల పంపకంగూడ జరిగింది. ఎటు జూచినా కమ్యూనిస్టులకు ప్రమాదమే; ఎన్నికలలో పరాజయం తథ్యం.

## ● బెంగాలు శాసనసభలో కమ్యూనిస్టుల రౌడీజం

బెంగాలు ఆందోళనోద్యమం కడకు శాసనసభలో పాదరక్షప్రయోగానికి దిగజారింది. కమ్యూనిస్టు శాసనసభ్యుల రౌడీజం, యిండియా ప్రజాస్వామిక వ్యవస్థకే శాశ్వత కళంకం!

## ఇండో-చైనా సంబంధాలు

విశ్వరాజ్య సమితిలో చైనాకు సభ్యత్వం కల్పించాలని ఇండియా మరలా కోరింది. ఇండియాపట్ల చైనా ఎంతగా శత్రువైఖరి ప్రదర్శించినప్పటికీకూడా, చైనామీద యిండియాకు శత్రుభావంలేదనడానికి, యింతకంటే ప్రత్యక్ష నిదర్శనం ఏంకావాలి? మొదటినుంచి చైనాపట్ల యిండియా మిత్రదృష్టినే కలిగివుంది. ఇండో-చైనా మైత్రి విషయంలో యిండియాకు ఎట్టి స్వార్థమూలేదు. ఉన్నతాశయదృష్టితోనే, ఐ. రా. సమితిలో చైనాకు సభ్యత్వం కల్పించాలని యిండియా కోరుతున్నది. ప్రపంచంలో గొప్ప జనాభాగల రాజ్యమైన చైనా సభ్యత్వంలేని ఏ ప్రపంచ సంస్థకూడ సమగ్రతనుపొందలేదని యిండియా భావం. చైనా అంతరంగిక విషయాలలో యిండియా జోక్యం కల్పించుకోలేదు. తుదకు టిబెట్‌లో చైనా క్రూరత్వం ప్రదర్శించినప్పుడుకూడ, టిబెట్‌ను చైనా అంతరంగిక సమస్యగానే యిండియా భావించింది. దలైలామాకు ఆశ్రయమిచ్చినా, అది కేవలం మానవత్వ దృష్టితోనేకాని, అంతకుమించి దానికి రాజకీయ ప్రాధాన్యంలేదు. ఇండియామీద చైనా శత్రుత్వం వహించడానికి ప్రబల కారణాలేవీ లేవు. కేవలం తన దురాక్రమణ వాంఛతప్ప. పాశ్చాత్యరాజ్యాల తొత్తుగా యిండియా వ్యవహరిస్తున్నదని, యిండియాపై చైనా నాయకులు దుష్ప్రచారం చేయడం అనుచితం. చైనా దుష్ప్రచారానికి భారతప్రధాని శ్రీ నెహ్రూగారు చైనాకు మంచి సమాధానమే యిచ్చారు. ఇతరులను నిందించేముందు, తమ హృదయాలను తామే తడివి చూచుకోమన్నారు. ఇండియా ప్రజల స్నేహమో లేక దురాక్రమణనో, ఏదికావాలో నిర్ణయించుకోవలసింది చైనా నాయకులే.

## కేరళ ఐక్య సంఘటన

కేంద్ర మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిజరిపిన సంప్రదింపుల ఫలితంగా, కేరళ మధ్యంతర ఎన్నికలలో, కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టేతర పక్షాలన్నీ సమైక్యతగా ఎన్నికలపొత్తు కుదుర్చుకోవడం స్వాగతార్హం పలుకుతున్నది. ప్రస్తుతం ప్రజాసోషలిస్టు పార్టీ, ముస్లింలీగు, కాంగ్రెసు-మూడు పక్షాల ఐక్యసంఘటనగా ఏర్పడి, 126 స్థానాలకూ పోటీకియు నిశ్చయించుకున్నారు. ఈ మూడు పక్షాలమధ్య అసెంబ్లీస్థానాల పంపకం జరిగింది. ప్ర. సో. పార్టీకి 35 స్థానాలు, ముస్లింలీగుకు 12 స్థానాలు యిచ్చుటకు ఒప్పందం జరిగింది. మిగతా 79 స్థానాలలో కేరళ రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ, కేరళ సోషలిస్టు పార్టీలతో కాంగ్రెసుపార్టీ సర్దుబాట్లుచేసుకోవలసివుంది. అసెంబ్లీ స్థానాలలో సగం కాంగ్రెసుకు ప్రత్యేకించబడగలవని తెలుస్తున్నది. కాంగ్రెసు, ప్ర. సో. పార్టీ, ముస్లింలీగు సీట్ల పంపకంతోనే సంతృప్తి చెందకుండా, సమష్టి ఎన్నికల ప్రణాళిక, సమష్టి కార్యక్రమం రూపొందించుటకుగూడ అంగీకరించడం ముదావహమైన విషయం. ముస్లింలీగు దృక్పథంలో గూడ మార్పురావడం విశేషం. కేరళలో కమ్యూనిస్టు వ్యతిరేక సంఘటన గట్టి పునాదులపై ఏర్పడ్డది. గత సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెసు ఎదుర్కొన్న క్లిష్ట పరిస్థితే, యీసారి కమ్యూనిస్టుపార్టీ ఎదుర్కోవలసి వస్తుంది. గతసార్వత్రికం, బహుముఖ పోటీలలో, ఓట్లచీలికవల్ల కమ్యూనిస్టులు కొద్ది మెజారిటీతో విజయం సాధించగలిగారు. నేడాపరిస్థితి మార్పుచెందింది. కమ్యూనిస్టుల, కమ్యూనిస్టేతర ఓటర్లు బాగా విడిపోయారు. ఎటుజూచినా కమ్యూనిస్టులు ప్రమాదాన్నెదుర్కోవలసివస్తున్నది. కేరళ ఐక్య సంఘటన ఫలితంగా, మధ్యంతర ఎన్నికలలో కమ్యూనిస్టులు పరాభవంచెందడం తథ్యం.

## కమ్యూనిస్టుల రౌడీజం

ఇటీవల పశ్చిమ బెంగాలు రాష్ట్రంలో ఏర్పడిన కల్లోల పరిస్థితి, యీ వారం అ

—కొంద 10 వ పేజీలో



శ్రీ కస్తూరిదేవి విద్యాలయంలో శ్రీమతి రేబాల సుజాతమ్మగారు 30వేల రూపాయలతో నిర్మించి యిచ్చిన హాస్టలు భవనం.

### పంచాయతీఎన్నికలు

# సోమరాజుపల్లె స్త్రీ సభ్యురాలు ఎన్నిక: ఎన్నికాధికారిమోసం

నెల్లూరు తాలూకా సోమరాజుపల్లె స్త్రీ సభ్యురాలు కోఆప్షన్ విషయంలో, ఎన్నికాధికారి పచ్చిమోసం చేశాడని; పంచాయితీలో మెజారిటీ లేక మోసపోయిన వర్గము ఆరోపిస్తున్నారు.

వారి కథనం యిది:— "స్త్రీ సభ్యురాలి కోఆప్షను 18 తేది సా. 4 గంటలకని ప్రకటించారు. ఈ ఎన్నికాధికారిగా నియమితులైన తాల్లూరు విస్తరణాధికారి ఆరోజు సాయంకాలం 3–30 గంటలకు సోమరాజుపల్లెకు వచ్చి మాజీ అధ్యక్షునియింట్లో మకాం చేశారు. ఎందరు అడిగినా వారు యింకా రాలేదనే సమాధానం వచ్చింది. ఈ పంచాయితీకి ఎన్నికైన ఏడుమంది సభ్యులలో శ్రీమతి రేబాల శ్రీనివాసమ్మ నర్సింహారావు అనుకూల; మాజీఅధ్యక్షుడు శ్రీ భీమా రాధాకృష్ణయ్య పక్షంవారు మిగతావారు ఆవున్నారు.

"శ్రీనివాసమ్మగారు తన సభ్యులతోకూడ 3–50 గంటలకు ఎన్నికాధికారివున్న మాజీ అధ్యక్షుని యింటికి పోయారు. ఎన్నికాధికారి, తక్కిన సభ్యులు అక్కడవుండినారు. శ్రీనివాసమ్మ వర్గంవారు అచ్చటకు చేరిన తర్వాత అందరు సభ్యులచేత ప్రమాణస్వీకారం చేయించి, స్త్రీ సభ్యురాలిని ఎన్నుకోవలెనని చెప్పినారు. అప్పుడు శ్రీనివాసమ్మగారు తనఅభ్యర్థిని పేరును ప్రతిపాదించారు. అంతట ఆమె ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎలక్షన్ ఆఫీసరు చెప్పి స్త్రీ సభ్యురాలికి తక్కిన అందరు సభ్యులకు 20 తేది అధ్యక్ష ఎన్నిక నోటీసులను జారీచేశారు. స్త్రీ సభ్యురాలికి కూడా నోటీసు యివ్వాలనే విషయం శ్రీనివాసమ్మగారికి తెలియదు. ఎన్నిక సమయంలో సభ్యులెవరికీ యితరులెవ్వరూ లేక

—కొంద 12.వ పేజీలో


## నెల్లూరులో సాటిలేని మేటి హోటల్



గోకుల బృందావన్

హైక్లాస్ వసతి గృహము

ఆధునిక సౌకర్యాలతో గదులు - కారులు బండ్లు నిలుపుటకు చోటు - వెన్నెల విందులకు మిద్దెపైతోట - ఈ వసతులు నెల్లూరులో మరెచ్చటనూ కానరావు

అతిథి సత్కార ఏర్పాట్లలో ఆరితేరినవారు

ఎన్నివేలమందికైనా విందులు - టీపార్టీలు ఏర్పాట్లుచేయగల సమర్థులు

* * * *

అమృతోపమానమైన ఫలహారాలు - షడ్రసోపేత భోజనాలు మా ప్రత్యేకత

ఒకసారి విచ్చేసి - మా విశిష్టత గమనించండి

—గుండాల బాలకృష్ణారెడ్డి, ఏకైకయజమాని.

